https://teluguislam.net



# ఘోరపాపాలు చేస్తే సమాధిలో శిక్ష ఖాయం

**72వ అంశం :**

మూత్ర తుంపరలు మీద పడకుండా జాగ్రత్తపడకపోతే సమాధిలో శిక్ష పడుతుందని దైవప్రవక్త (సల్లం) హెచ్చరించారు

**73వ అంశం :**

చాడీలు చెప్పేవారు కూడా సమాధిలో శిక్షించబడతారు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا مَرَّ النَّبِيُّ ﷺ عَلٰى قَبْرَيْنِ فَقَالَ (( اِنَّهُمَا لَيُعَذَّبَانِ وَمَا يُعَذَّبَانِ وَ مَا يُعَذَّبَانِ فِيْ كَبِيْرٍ )) ثُمَّ قَالَ (( بَلٰى أَمَّا أَحَدُهُمَا فَكَانَ يَسْعٰى بِالنَّمِيْمَةِ وَاَمَّا الْاٰخَرُ فَكَانَ لَا يَسْتَتِرُ مِنْ بَوْلِهٖ )) رَوَاهُ الْبُخَارِيُّ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) రెండు సమాధుల దగ్గరి నుంచి వెళ్తూ "ఈ ఇరువురికీ (సమాధుల్లో) శిక్ష పడుతున్నది. అది కూడా చాలా పెద్ద విషయానికి కాదు" అని అన్నారు. తర్వాత "వీళ్ళల్లో ఒకడు చాడీలు చెప్పేవాడు. రెండోవాడు, మూత్రం విషయంలో జాగ్రత్త వహించేవాడు కాదు" అని చెప్పారు.

(బుఖారీ)[1]

గమనిక: "అది కూడా చాలా పెద్ద విషయానికి కాదు" అన్నమాటకు భావం ఏమిటంటే ఏదో కష్టమైన పని వల్లనో లేక చేయలేని పని వల్లనో వారికి శిక్ష పడటం లేదు. వారు చేయదలచుకుంటే ఆ పాపాలకు దూరంగా ఉండటం చాలా సులభం.

1) కితాబుల్ జనాయెజ్. బాబు అజాబిల్ ఖబ్రి మినల్ గీబతి వల్ బౌలి.